జనంలోకి జనసేన సేవకుడిగా కోదాడ బరిలో యువ కెరటం మేకల సతీష్‌రెడ్డి

సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్న మేకల సతీష్ రెడ్డి పాదయాత్ర - ఈ పాద యాత్ర ముగింపు సభకు కోదాడ రానున్న పవన్ కళ్యాణ్ !!

- జనసేన పార్టీ అభ్యర్థిగా రంగంలోకి మేకల సతీష్ రెడ్డి
- ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన జనసేన అధ్యక్షుడు
- గతంలో నల్లగొండ ఎంపీగా పోటీ
- కోదాడ ప్రజలకు అత్యంత సుపరిచితుడు
- సతీష్ రెడ్డి రంగంలోకి దిగడంతో తప్పని త్రిముఖ పోరు









ఉద్యమాల గడ్డ నల్లగొండ ముద్దుబిడ్డ
నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా వెలుగెత్తుతున్న ఉద్యమ నేత..
జనసేనానివేసిన బాటలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తనదైన శైలిలో సమస్యలపై సంధించిన బాణం...
మరెవరో కాదు. **మేకల సతీష్ రెడ్డి .....**



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నారై మేకల సతీష్...?

కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నారై మేకల సతీష్ రెడ్డి రంగంలోకి దిగనున్నారు... జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడిగా పార్టీ కార్యక్రమంలో విస్తృత సేవలు అందిస్తూ ఆ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వస్తున్నాడు.

గతంలో ఆయన సేవలను గుర్తించిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పార్టీ తరపున నల్లగొండ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చారు ఎంపీగా పోటీ చేసి యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు సతీష్ రెడ్డి. ఎంపీగా పోటీ చేసి ఓడిన ప్రజలలోనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ నిరంతరం ప్రజల మనిషిగా తనదైన శైలిలో ముందుకు సాగుతున్నాడు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కోదాడ కావడంతో ఆంధ్ర ఓటర్లు అధికంగా ఉండడంతో పార్టీకి మరింత కలిసి వస్తుందని ఆలోచనతో కోదాడ నుంచి ఎమ్మెల్యేగా బరిలో దిగమని సతీష్ రెడ్డికి సూచించారు దీంతో అధ్యక్షుడు ఆదేశాలతో మేకల సతీష్ రెడ్డి రంగం సిద్ధం చేసుకున్నాడు...

సతీష్ రెడ్డి ప్రస్థానం...

వెలుగుపల్లి గ్రామం నుంచి మొదలైన తన ప్రయాణం ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిన తీరు.. ఎంతో స్ఫూర్తిదాయకం వెలుగుపల్లి గ్రామం..మేకల నర్సిరెడ్డి వెంకట లక్ష్మమ్మ గార్ల ఏకైక కుమారుడు. శ్రీ మేకల సతీష్ రెడ్డి. కనీస వసతులు లేని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి. పై చదువులకై హైదరాబాద్ పట్టణంలో ఉన్నత విద్యను పూర్తి చేసుకొని అమెరికా దేశానికి వెళ్లి.. తనదైన దేశం కోసం తనదైన ప్రాంత ప్రజల కోసం ఏదో చెయాలనే తపనతో స్వతహాగా ఆయన పవన్ కళ్యాణ్ అభిమాని కావడంతో పవనిజం నినాదంతో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ. 2014లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు కోసం అధినేత ఆదేశంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంపీగా పోటీ చేయడం జరిగింది. విద్యార్థి నాయకుడిగా మొదలైన తన రాజకీయప్రస్థానం జనసేన పార్టీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా పనిచేశారు ..పవన్ కళ్యాణ్ సన్నిహితులుగా. ఎదుగుతూ ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం ప్రజాసేవకు అంకితమవ్వాలనే బలమైన సంకల్పంతో జనసేన పార్టీలో చేరి క్రియాశీల రాజకీయాలలో కొనసాగుతున్నారు. పవన్ కళ్యాణ్ అభిమాని కావడంతో సహజంగానే జనసేన పార్టీలో చేరి గత పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం బరిలో నిలిచి ఓడిపోయారు ...అప్పటినుండి ఆయన పలు సేవా కార్యక్రమాల ద్వారా స్వతహాగా ఆయన నైజం... తను పుట్టి పెరిగిన గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో తన తల్లి పేరు మీద గ్రంథాలయాన్ని కట్టించడం, తుంగతుర్తికి అతి సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో వసతులు ఏర్పాటు చేయడం, కరోనా మొదటి దశలో రెండవ దశలో ఎంతోమంది అనార్థుల ఆకలి తీర్చడం ఎంతో మంది నిరుపేదలకు తను చేసిన సేవలు మరువలేనివి ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గ మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామంలో తల్లి తండ్రిని కోల్పోయినటువంటి ముగ్గురు బాలికలను చేరదీసి ఆర్థికంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం అలాగే తన పరిచయస్తులైనటువంటి ఎంతో మంది రాజకీయ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం చేయించి ఈరోజు ఆ ముగ్గురు పిల్లలు వాళ్ళ కాళ్లపై నిలబడేలాగా చేసిన గొప్ప మానవతావాది..

ఇక రాజకీయంగా....

మేకల సతీష్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం వెలుగుపల్లి గ్రామంకు చెందినవాడు ఉన్నత విద్యావంతుడైన సతీష్ రెడ్డి ఉద్యోగ రీత్యా అమెరికాలో ఉంటున్నప్పటికీ, స్వదేశానికి సేవా చేయాలని ముఖ్యంగా కోదాడ నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం రాజకీయ వేదికను ఎంచుకొని ప్రజాక్షేత్రంలోనే ఉంటూ వస్తున్నారు.. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు ఒక హామీల నిలబడ్డారు అంతేకాకుండా సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందు ఉంటూ దళిత బహుజన సామాజిక ఆడబిడ్డలకు. సొంత అన్నలా వారికి ఎప్పుడూ అండగా నిలుస్తున్నారు..

ఆర్థిక సహాయం అందిస్తూ ... అండగా

నిరుపేద విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇస్తూ ప్రతిభావంతులైన ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను సొంత ఖర్చులతో చదివిస్తూ అలా చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో నిలబడ్డారు.. ఎంతోమంది యువతకు పోలీస్, కానిస్టేబుల్ లాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ కూడా ఇప్పిస్తున్నారు.. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తున్న సమయంలో తెలంగాణ ఆకాంక్షను ప్రతిబింబించేలా ఉద్యమస్ఫూర్తి రగిలించేలా ఎన్నో ఉద్యమ గీతాలను చిత్రీకరించడం కూడా జరిగింది. ఎంతోమంది పేద కళాకారులకు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. నిరుపేద అయినటువంటి ఎంతోమందిని సొంత ఖర్చులతో శస్త్ర చికిత్సలు కూడా చేయించడం జరిగింది .కరోనా సమయంలో వ్యాక్సిన్ ల కోసం ఎంతో ఇబ్బంది పడుతున్నటువంటి ఎంతోమందికి సొంత ఖర్చులతో వ్యాక్సిన్లు కూడా అందివ్వడం జరిగింది తన సొంత ఖర్చులతో గూడు లేక రోడ్డుపై నిద్రిస్తున్నటువంటి ఎంతోమంది అభాగ్యులకు దుప్పట్లు ఆహారం వసతి నిరంతరం ఏర్పాటు చేశాడు...

ఎన్నో అవార్డులు ఆయన సొంతం...

తను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థల నుండి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎన్నో అవార్డులను కూడా సొంతం చేసుకోవడం జరిగింది.

ముఖ్యంగా దాసరి నారాయణ రావు సేవా రత్న బిరుదును. శిల్పకళా వేదికలో అందుకోవడం ఇందులో ముఖ్యమైనది. తను ఉంటున్నటువంటి అమెరికా దేశంలో ఎంతోమంది తెలుగు విద్యార్థులకు చేయూతనిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది.

నిరంతరం సమస్యలపై సమరం..

కోదాడ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి సమస్యను స్వయంగా తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ఆ సమస్యలకు ఒక పరిష్కారాలు చూపిస్తున్నటువంటి నేత కాంగ్రెస్, బిఆర్ఎస్ బలంగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సతీష్ రెడ్డి జనాసేన పార్టీని బలోపేతం చేస్తూ పని చేస్తున్నారు. సతీష్ రెడ్డి, పార్టీలో ఆయన రాష్ట్ర స్థాయిలో సైతం బలమైన నేతగా ఎదిగారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రమాదవశాత్తు చనిపోయినటువంటి చౌటుప్పల్ కోదాడ ప్రాంతాలకు చెందినటువంటి ఇద్దరు కార్యకర్తలకు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా చెరొక ఐదు లక్షల రూపాయల చెక్కులను ఇప్పించడం జరిగింది... ముఖ్యంగా కోదాడ నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలపై పోరాడుతూ కార్యకర్తలకు అండగా భరోసానిస్తూ అధికార పార్టీ వాళ్ళ సమస్యలపై పోరాడుతుంటే కేసులు పెట్టడం లాంటివి చేస్తున్నా కూడా వాటిని ఎదిరిస్తూ ముందుకు సాగుతున్న నేత మేకల సతీష్ రెడ్డి .. నిస్వార్థ రాజకీయాలు చేస్తూ మిగతా రాజకీయ పార్టీ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ కోదాడ నియోజకవర్గ ప్రాంత ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వెలుగెత్తుతూ రాబోయే రోజుల్లో కోదాడ నియోజకవర్గం బరిలో ఉంటూ కోదాడ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా మేకల సతీష్ రెడ్డి పోటీ చేయనున్నారు..

ఈసారి కోదాడలో జనసేన పార్టీ నుండి కూడా గట్టి పోటీ ఉండడంతో త్రిముఖ పోరు తప్పదని కోదాడ పట్టణ ప్రజలు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు...







